# ఎంత చల్లని మనసో..

- జీ.యస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో చలివేంద్రాలు ఏర్పాటు
- పలు చోట్ల చలివేంద్రాలను ప్రారంభించిన డా.గడల
- సోమిశెట్టి దుర్గ ప్రసాద్ దశదిన కార్యక్రమానికి హాజరై నివాళి..
- శ్రీరాముల వీరాస్వామి కుటుంబాన్ని పరామర్శించిన డా.గడల

## గూడెం ప్రజల దాహాన్ని తీర్చేందుకు ముందుకు..



**శామ్, ఏప్రిల్16(కెరటం ప్రతినిధి)**

మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని కొత్తగూడెం పట్టణ వాసులు, ప్రయాణికులు, పాదచారుల దాహాన్ని తీర్చేందుకు డా.జీ.యస్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. కొత్తగూడెం పట్టణంలోని జనసంద్రం ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో చలివేంద్రాలనలు ఏర్పాటు గొప్ప మనసు చాటుకున్నారు డా.జీ.యస్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాసరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పరిసర గ్రామాలలో డా.జీ.యస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రుద్రంపూర్, లక్ష్మీదేవిపల్లి, పాలకేంద్రం, ఇల్లందు క్రాస్ రోడ్లలో చలివేంద్రాలను డా.జీ.యస్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన రుద్రంపూర్ గ్రామపంచాయితీలోని శ్రీరాముల వీరాస్వామి కుటుంబాన్ని పరామర్శించి వారి





స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా జీ.యస్.ఆర్ ట్రస్ట్ ఆదుకుంటుందని తెలిపారు. అనంతరం సోమిశెట్టి.దుర్గా ప్రసాద్ దశదిన కర్మకు హాజరై నివాళులర్పించారు. వారి అల్లుడు డా.మోహన్ బాబుని పర్మార్శించి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపి, రుద్రంపూర్ గ్రామపంచాయితీ ఉప్పు వెంకటరాజాం కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

డా. జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# నేడు ఇఫ్తార్ విందు



**శామ్, ఏప్రిల్16(కెరటం ప్రతినిధి)**

రంజాన్ మాసం సందర్భంగా డా.జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17 సోమవారం కొత్తగూడెంలోని కేసీవోఏ క్లబ్ ఆవరణలో సాయంత్రం 6 గంటలకు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందు అనంతరం మాగ్రీబ్ నమాజ్‌కు ఏర్పాటు చేశారు. కొత్తగూడెం, పాల్వంచ పరిసర మండలాలు లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ ముస్లిం సోదరులకు డా.జీ.యస్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాసరావు సాదరంగా ఆహ్వానించారు.



## సమియుద్ధీన్‌ను అభినందించిన డీఎస్పీ

**శామ్, ఏప్రిల్16(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 9న హైదరాబాదులో శంషాబాద్ నందు ఎంఎంఆర్ గార్డెన్‌లో స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు జరిగినాయి. ఈ పోటీలలో కొత్తగూడానికి చెందిన పవర్ హౌస్ జిమ్ కోచ్ సమీహుద్దీన్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రూరల్ డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పోటీలలో పాల్గొని విజయం సాధించిన సమియుద్ధీన్ న్ని సన్మానించి అభినందించడం జరిగింది. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వీరి శిష్య బృందం మాలోత్ రాజయ్య, సుబ్రహ్మన్యం కూడ పోటీలలో ప్రశంసా పత్రాలు పొందారు. ఈ కార్యక్రమంలో బాబు క్యాంప్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు షేక్ దస్తగిరి, సింగరేణి ఎంప్లాయ్ దుర్గాప్రసాద్ పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# అన్ని వర్గాలను ఆదుకోవడమే సీఎం కెసిఆర్ లక్ష్యం

- అన్ని మతాల సంక్షేమానికి ప్రభుత్వం వేలాది కోట్లు ఖర్చు
- నిరుపేద ముస్లిం సోదరులకు కె.సి.ఆర్ అందించే భరోసా రంజాన్ తోఫా
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- ముస్లిం సోదరులకు 815 రంజాన్ తోఫాలతో పాటు 1లక్ష 60 వేల రూపాయల నగదు పంపిణీ



**శామ్, ఏప్రిల్16(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ముస్లిం సోదరులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అందించే భరోసానే రంజాన్ తోఫాలతో పాటు నగదు పంపిణీ అని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పాల్వంచ పట్టంలోని పాత ఆర్డీవో సమావేశ మందిరంలో 20 మసీదులకు చెందిన ముస్లిం సోదరులకు 815 రంజాన్ తోఫాలతో పాటు 1లక్ష 60 వేల రూపాయల నగదును వనమా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్న వర్గాల ప్రజలను ఆదుకోవడమే కె.సి.ఆర్ లక్ష్యం అన్నారు. హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు సంక్షేమం కోసం ప్రభుత్వం వేలాది కోట్లు ఖర్చు పెడుతుందన్నారు. దేశాన్ని విచ్చనం చేయడానికి కుట్రలు పన్నుతున్న మతత్వవాదులను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని వనమా అన్నారు. అందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు షయజ్, మదార్ ఆధ్వర్యంలో ముస్లిం నాయకులు శాలువాతో వనమాను ఘనంగా సన్మానించారు.

ఈధ్గను సందర్శించిన వనమా...

పాల్వంచ పట్టం పరిధిలోని ఇందిరానగర్ కాలనీలోని ఈద్గాను వనమా సందర్శించారు,ముస్లిం నాయకులు, మున్సిపల్ శాఖాధికారులు ప్రజా ప్రతినిధులు పర్యటించి రంజాన్ పండుగకు సుమారు 1.50 లక్షల తో సుందర వంతంగా తయ్యారు చెయ్యాలని మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ ను వనమా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎమ్మార్వో రంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, జడ్పీటిసి సభ్యులు బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ డైరెక్టర్ కనగాల నారాయణరావు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీరామ్‌మూర్తి, పెద్దమ్మ గుడి డైరెక్టర్లు ఎస్‌విఆర్‌కె ఆచార్యులు, బండి చిన్న వెంకటేశ్వర్లు, పద్దం పాపయ్య, ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి ఫయాజ్ హసన్, ఎస్.కె మదార్, గౌస్, ఖాజా మొయినుద్దీన్, అక్బర్, బిఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

